28-09-2026_Layout 1 29-09-2026 05:55 Page 1





అక్షరశక్తి
The Power of Pen
Evening Daily

సోమవారం 28 సెప్టెంబర్ 2026 వరంగల్ సంపుటి: 20 సంచిక: 320 పేజీలు 06



ఓడినా.. పోరాటం ఆపలేదు!

ఎన్నికల్లో గెలవడం.. ఓడిపోవడం.. ఇదంతా పొలిటికల్ జర్నీలో సహజంగా జరిగేదే.. కానీ, మనం జనంలో, జనంతో ఉండాలి. పోరాడుతూ ముందుకు వెళ్లాలి.. గో హెడ్ రాకేష్.. అని మా అధినేత కేసీఆర్ చెప్పిన మాటలే నాకు స్ఫూర్తి. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన నేను, చట్టసభలో అడుగుపెట్టకపోవచ్చు. కానీ.. జనసభలో ఉన్నాను. జనంతో ఉన్నాను. గత రెండున్నరేళ్లుగా విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. ఇలా అనేకవర్గాల గొంతుకగా పోరాడుతూనే ఉన్నాను. వారి సమస్యలపై ఉద్యమిస్తూనే ఉన్నా. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలోని 34 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నా. విద్యార్థి నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం ఫైట్ చేస్తున్నాను.. అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన తన రాజకీయ ప్రస్థానంతోపాటు సమకాలీన అంశాలను వివరించారు. శిఖర సమాన నేత కేసీఆర్ అని, జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. తనపై పార్టీ అధిష్ఠానం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నానని చెప్పారు.

- అక్షరశక్తి, వరంగల్



- కేసీఆర్ మాటలే స్ఫూర్తిగా రెండున్నరేళ్లుగా విస్తృత పర్యటనలు
- నిరంతరం జనంతోనే ఉన్నా.. ప్రజా సమస్యలపై పోరాడుతున్నా..
- విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలే ప్రధాన అజెండా
- జీఓ 46, జీఓ 29, గ్రూప్--1 వివాదాలపై ప్రభుత్వాన్ని నిలదీశాం
- నిరుద్యోగ సమస్యకు నిర్దిష్ట జాబ్ క్యాలెండర్ అవసరం
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం వస్తుందన్న నమ్మకం ఉంది
- నేటి జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్
- బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి
- తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్

ఖైరతాబాద్ స్థానం ఖాళీ

గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన అసెంబ్లీ కార్యదర్శి



అక్షరశక్తి, హైదరాబాద్ : ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం ఖాళీ అయినట్లు అధికారికంగా ప్రకటించే గెజిట్ నోటిఫికేషన్‌ను తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి జారీ చేశారు. సెప్టెంబర్ 26న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా మారింది. తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న ఆయనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనపై ఫిరాయింపు పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌ను విచారించిన తెలంగాణ హైకోర్టు.. 2024 ఏప్రిల్ 23 నుంచే ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడని తీర్పు ఇచ్చింది. అదే తేదీ నుంచి ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా పరిగణించాలని పేర్కొంది.



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి
- జనగామలో భారీ నిరసన ర్యాలీ.. కలెక్టర్‌కు వినతిపత్రం **4**
- ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్

ఈసీ తీరుపై భగ్గుమన్న కాంగ్రెస్

28-09-2026_Layout 1 29-09-2026 05:55 Page 2



ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల చలో కమిషనరేట్

అనేక జిల్లాల నుంచి తరలివచ్చిన ఉద్యోగులు

అక్టోబర్ 13 నుంచి నిరవధిక సమ్మె

అక్షరశక్తి, హైదరాబాద్, సెప్టెంబర్ 28 : ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌హెచ్‌ఎం జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం 'చలో కమిషనరేట్' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఉద్యోగులు, జేఏసీ ప్రతినిధులు, జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్‌హెచ్‌ఎం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహేందర్‌రావు పుట్టా, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. రుక్ముద్దీన్, ఉపాధ్యక్షుడు పాశా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమన్, సోషల్ మీడియా ఇన్‌చార్జి, ట్రెజరర్ మొగిలి నరేశ్, స్టేట్ కోఆర్డినేటర్ సెక్రటరీ వినోద్, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ హరిప్రియ, వినోద, స్వప్న, సుజాత, రేణుక, నిహారిక, సైదులు, అలివేలు, కళ్యాణి, విజేత తదితరులు పాల్గొన్నారు. ఎస్‌పీఎంయూ నుంచి జగన్నాథ్‌రెడ్డి, డీపీఎంయూ నుంచి కిష్టయ్య, మధు హాజరయ్యారు. 78 కేడర్లకు చెందిన సుమారు 15 వేల మంది ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నట్లు జేఏసీ తెలిపింది. కార్యక్రమానికి వస్తున్న పలువురు ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారని, మహిళా ఉద్యోగులు కూడా ఉన్నారని జోజా పేర్కొంది. గౌరవ్ ఉప్పల్, సీపీవో అధికారులు, సీపీవో పద్మజను కలిసి వినతిపత్రం, సమ్మె నోటీసు అందించేందుకు వెళ్తున్న వారినీ అదుపులోకి తీసుకున్నారని తెలిపింది. ఉద్యోగులను సుమారు ఐదు గంటలపాటు స్టేషన్లలో ఉంచినట్లు జేఏసీ ఆరోపించింది. ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగ భద్రత, పీఆర్‌సీ, వార్షిక ఇంక్రిమెంట్లు, సమాన పనికి సమాన వేతనం, గ్రాస్ సాలరీ, 180 రోజుల ప్రసూతి సెలవులు, సెల్ఫ్ ఇన్సూరెన్స్, సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని జేఏసీ డిమాండ్ చేసింది. అక్టోబర్ 13లోగా ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేపడతామని ప్రకటించింది. ప్రభుత్వం, జేఏసీ ప్రతినిధులు చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం కనుగొనాలని కోరింది.



భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారావు, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ అనూష

అక్షరశక్తి, హనుమకొండ: భారత జాతీయోద్యమ విప్లవ పోరాట యోధుడు షహీద్ భగత్‌సింగ్ నేటి విద్యార్థులు, యువతకు స్ఫూర్తిప్రదాత అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ పి.అనూష అన్నారు. భగత్‌సింగ్ 119వ జయంతిని పురస్కరించుకుని సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల, మర్కాజీ హైస్కూల్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ చిరస్మరణీయుడని కొనియాడారు. రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లౌకిక, ప్రజాస్వామిక విలువలను కాపాడుతూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, అమెరికా సామ్రాజ్యవాద వైఖరికి వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కార్తీక్, సిద్ధార్థ, రాజు, దామోదర్, విష్ణు, వికాస్‌కుమార్, రాంబాబు, వినయ్, స్వప్న, స్వాతి, లహరి తదితరులు పాల్గొన్నారు.



జువ్వాడి మౌనికకు డాక్టరేట్



అక్షరశక్తి,కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ జువాలజీ విభాగ పరిశోధకురాలు జువ్వాడి మౌనిక డాక్టరేట్ పట్టా సాధించారు. ఆమెకు డాక్టరేట్ ప్రకటించినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. జువ్వాడి మౌనిక "టూసర్ పట్టు పురుగు (అంథెరియా మైలిట్టా)లోని పేగు సూక్ష్మజీవులను ప్రోబయోటిక్స్ మూలంగా వినియోగించడం, సూక్ష్మజీవ నిరోధక లక్షణాలు కలిగిన వెండి నానో కణాల తయారీ, వాటి సూక్ష్మజీవ నిరోధక ప్రభావం మరియు గూడు నాణ్యతను మెరుగుపరచడంలో వాటి పాత్ర" అనే అంశంపై పరిశోధన చేశారు. జువాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య జి. షమితా పర్యవేక్షణలో జువ్వాడి మౌనిక ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. డాక్టరేట్ సాధించిన జువ్వాడి మౌనికను జువాలజీ విభాగానికి చెందిన బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా ఇ.వి. శ్రీనివాస్ రావు ఏకగ్రీవ ఎన్నిక

అక్షరశక్తి,హైదరాబాద్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా ఇ.వి. శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్యాట్రన్స్, వైస్ ప్యాట్రన్స్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ మెంబర్స్, శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, రెడ్ క్రాస్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక తనకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి, అవసరంలో ఉన్న ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఏకగ్రీవంగా తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సేవే లక్ష్యంగా పారదర్శకత, సమన్వయం, అంకితభావంతో పనిచేస్తానని ఇ.వి. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.



గురుకులాల సమస్యలు పరిష్కరించాలి

అక్షరశక్తి, నర్సంపేట : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, స్వేరోస్ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు బొట్ల నరేష్, శనిగరపు రాజేంద్రప్రసాద్, ఒంటరి చక్రి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలోనే పరిసరాలను శుభ్రం చేస్తున్నారని, ఆ తర్వాత సమస్యలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. ఎంజేపీ, గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన బియ్యం అందించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

28-09-2026_Layout 1 29-09-2026 05:55 Page 3





ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలు ప్రారంభం

ఖమ్మంలో 10 వేల మందితో భారీ ర్యాలీ

రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

సభలో రైతాంగ నేతలు

అక్షరశక్తి, ఖమ్మం: అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాలుగో జాతీయ మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యాయి. మహాసభల సందర్భంగా మంగళవారం ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి ఎస్సార్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానం వరకు సుమారు 10 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు, కూలీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

'దున్నేవానికి భూమి కావాలి', 'వ్యవసాయ విప్లవం వర్ధిల్లాలి', 'రుణ విమోచన చట్టం చేయాలి', 'స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి', 'ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను అమలు చేయాలి' తదితర నినాదాలతో ర్యాలీ కొనసాగింది. రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహించారు.

ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య అధ్యక్షతన జరిగిన సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి అసిస్ మిట్టల్, సుశాంత్, జె. మండల వెంకన్న, మామిడాల బిక్షపతి, గౌని ఐలయ్య తదితరులు ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై వారు విమర్శలు చేశారు. రైతులు, కూలీలు, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌తోపాటు రైతు కూలీలు, వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంజీఎం ఆస్పత్రిపై భద్రతా చర్యలపై సమీక్ష

అక్షరశక్తి, వరంగల్ : వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న భద్రతా ఏర్పాట్లు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఎస్పీఎఫ్ పోలీసు ఉన్నతాధికారులు ఈ రోజు ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసారు. కమిషనర్ ని కలసిన వారిలో ఎస్పీఎఫ్ కమాండెంట్ కోటేశ్వర రావు, ఇన్స్పెక్టర్ భీమా తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలి

అక్షరశక్తి, హనుమకొండ : ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. కాజీపేట మండలం మడికొండలో క్రైస్తవ, ముస్లిం మతస్తులకు స్మశానవాటికల కేటాయింపునకు ప్రతిపాదించిన స్థలాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. స్థల విస్తీర్ణం, ప్రభుత్వ భూమి వివరాలు తదితర అంశాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థల పరిశీలన, రికార్డుల పరిశీలన పూర్తి చేసి నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్డీవో వెంకటేష్, కాజీపేట తహసీల్దార్ రాజును ఆదేశించారు. ప్రభుత్వ భూములకు స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయడంతోపాటు అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రాజు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయాలతో ఉద్యమించాలి

అక్షరశక్తి, మహబూబాబాద్ : అమెరికా వివిధ దేశాలపై చేస్తున్న దాడులను ప్రధాని మోదీ ఎందుకు ఖండించడం లేదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న ప్రశ్నించారు. భగత్‌సింగ్ 119వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ఆయన విగ్రహం ముందు నిరసన సభ నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చంద్రన్న మాట్లాడారు.



భగత్‌సింగ్ సామ్రాజ్యవాదం, కుల, మత ఉన్మాదాలకు వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. కార్మిక హక్కులు, రైతుల గిట్టుబాటు ధర, ఉచిత వైద్యం, ఉద్యోగాల కల్పన, మహిళా సాధికారత వంటి అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతపై కూడా ఆయన విమర్శలు చేశారు. పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. నరసింహారావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకుడు ముజంపల్లి వీరన్న మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాల సాధనకు విద్యార్థులు, యువత, పీడిత వర్గాలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో మోష, పోయిన ఉప్పలయ్య, శ్రీరాం పుల్లయ్య, నేరేళ్ల బలరాం, ఏసల్ల ఐలయ్య, పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు బానోతు నందీశ్వర్, నరేందర్, తరుణ్, నవీన్, బాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీని సత్వరం పరిష్కరించాలి

అక్షరశక్తి, హనుమకొండ : ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సత్వరం అందజేయాలని సంక్షేమ శాఖల అధికారులను సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో నమోదుకు పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కలెక్టరేట్‌లో 136, హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో 38, ఎంపీడీవో కార్యాలయాల్లో 135 చొప్పున మొత్తం 309 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్‌నేత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



28-09-2026_Layout 1 29-09-2026 05:55 Page 4





ఈసీ తీరుపై భగ్గుమన్న కాంగ్రెస్

అక్షరశక్తి, జనగామ : కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. నెహ్రూ పార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలి తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన సభలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికల సంఘం తన స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తీసుకుంటున్న నిర్ణయాలు ఏకపక్షంగా ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తోందని తెలిపారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలపై ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని అన్నారు. దేశవ్యాప్తంగా బడుగు, బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీలు, ప్రతిపక్ష పార్టీలకు మద్దతు ఇచ్చే ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగిస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు.

ఓటర్ల జాబితాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గతంలోనే పలు ఆరోపణలు చేశారని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని అన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పాక్షికంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు పారదర్శకత, జవాబుదారీతనం అవసరమన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై తమ పార్టీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేస్తే ఆందోళనలను మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు.

నిరసన ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలు పెద్దఎత్తున రెపరెపలాడాయి. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఎన్నికల వ్యవస్థను, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అక్షరశక్తి, హసన్‌పర్తి: టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హసన్‌పర్తి 22వ వార్షికోత్సవ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడికందుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా కుసుమ గిరిబాబును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శీలం పార్థసారధి, మారం స్వరూప, కోశాధికారిగా గూడూరు లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులుగా వల్లాల సదానందం, సహాయ కోశాధికారిగా ఆడెపు కేదారిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మేకల రామయ్య, ఓ. నరేందర్, వేల్పుల ఓదేలు, తాళ్లపల్లి విద్యాసాగర్, మొడెం ఐలయ్య, వెల్గటి సహోదర రెడ్డిలను ఎంపిక చేశారు.



ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుడికందుల సురేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రతి సంఘ సభ్యునికి అందుబాటులో ఉంటానని తెలిపారు. సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీతో కలిసి పనిచేస్తానన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు ఆడెపు కేదారి, తాడూరు పద్మలతాదేవి, మాటేటి రవీందర్‌లను ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మారం స్వరూప, కుసుమ గిరిబాబు, ఉప్పుల సంపత్‌లను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





ప్రభుత్వ పాలన విద్యార్థినికి రూ.8 లక్షల ప్యాకేజీ

అక్షరశక్తి, హనుమకొండ : కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం విద్యార్థిని గంధం ప్రత్యూషకు బెంగళూరుకు చెందిన అవోగా సొల్యూషన్స్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్‌గా ఉద్యోగం లభించింది. వార్షికంగా రూ.8 లక్షల వేతనంతో ఉద్యోగం సాధించిన ప్రత్యూషను విభాగాధిపతి పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రత్యూషను ఆదర్శంగా తీసుకుని కృషి చేసి మరిన్ని ఉద్యోగ అవకాశాలు సాధించాలని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. తనకు ప్రోత్సాహం అందించిన విభాగాధిపతి, అధ్యాపకులు, యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌కు ప్రత్యూష కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ దేవేంద్రచారి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సదాలక్ష్మి

అక్షరశక్తి, వరంగల్: రోటరీ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేషన్ బిల్డర్-- 2026' కార్యక్రమంలో భీమారం గ్రామానికి చెందిన ముతోజు సదాలక్ష్మి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు వంగ రాజిరెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం సదాలక్ష్మి వరంగల్ కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల కుమార్, స్థానికుడు కొక్కొండ రాజేశ్వరరావు సదాలక్ష్మిని అభినందించి శాలువాతో సత్కరించారు.



28-09-2026_Layout 1 29-09-2026 05:55 Page 5

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం: సీతక్క



అక్షరశక్తి, ములుగు: మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు నిరంతరం తోడ్పాటు అందిస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం జగ్గన్నపేటలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం కింద రెండు గృహాలపై ఏర్పాటు చేసిన రెండేసి కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామాన్ని ఆదర్శ సౌర గ్రామంగా తీర్చిదిద్ది, అనంతరం అన్ని గ్రామాలకు విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెండు కిలోవాట్ల ప్లాంట్ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, మిగులు విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 2.571 చొప్పున విక్రయించి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.

ఉపాధి హామీ పథకం 2026--27 నిధులు రూ. 10 లక్షలతో నిర్మించిన శ్రీ సీతారాముల మహిళా గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ, స్వయం ఉపాధి కార్యక్రమాలకు భవనాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలకు శిక్షణ ఇచ్చి పాఠశాల, అంగన్‌వాడీ ఏకరూప దుస్తుల తయారీ పనులు అప్పగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగ్గన్నపేటలో సుమారు 175 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందించినట్లు పేర్కొన్నారు. విస్తరాకుల తయారీకి ముడిసరుకు, ఉత్పత్తుల విక్రయానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో సామాజిక భవనం, విద్యుత్ ఉపకేంద్రం, ధాన్యం గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఆసరా పింఛన్లు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో మూడో స్థానం సాధించిన జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థినులను మంత్రి అభినందించి పతకాలు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ఆరుగురు విద్యార్థినుల్లో ఇద్దరు మూడో స్థానం సాధించగా, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు అజ్మీరా రాజునాయక్‌ను సన్మానించారు. అనంతరం మహిళా సంఘాలు తయారు చేసిన ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు ప్రభుత్వపరంగా ప్రోత్సాహం అందించి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ భిక్షపతి, జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్‌గా బొడ్డు దయాకర్

అక్షరశక్తి, వరంగల్ : మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్‌గా బొడ్డు దయాకర్ మాదిగ నియమితులయ్యారు. ఎంఈఎఫ్ కోర్ కమిటీ సభ్యుడిగా కుమ్మరి రాజయ్య మాదిగ, జాతీయ కమిటీ సభ్యుడిగా ఎల్తూరి దిలీప్ మాదిగ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మంద రాజు మాదిగలను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన మాదిగ ఉద్యోగస్తుల సంఘం జాతీయ సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. తనపై నమ్మకం ఉంచి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించిన మందకృష్ణ మాదిగకు బొడ్డు దయాకర్ కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా ఉద్యోగ సంఘాల నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వామ్యం చేసి, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని దయాకర్ తెలిపారు.

కరెంట్ షాక్‌తో మహిళ మృతి



అక్షరశక్తి,హన్మకొండ క్రైమ్: వాటర్ హీటర్ నుంచి విద్యుత్ షాక్ తగిలి రుద్రారం లక్ష్మీ అనే మహిళ మృతి చెందిన ఘటన హన్మకొండలో చోటుచేసుకుంది. ఇంట్లో వాటర్ హీటర్‌ను ఉపయోగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది.. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి



అక్షరశక్తి, హనుమకొండ: ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రారంభమైన ఓటరు నమోదు ప్రక్రియను అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కోరారు. సెప్టెంబర్ 28న ప్రారంభమైన నమోదు ప్రక్రియ నవంబర్ 6వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు కేవలం ప్రక్రియ మాత్రమే కాదని, తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు, డిమాండ్లను సాధించేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గొంతును వినిపించే రాజ్యాంగ హక్కు అని రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. విద్యావంతులకు కల్పించిన ప్రత్యేక ప్రజాస్వామ్య అవకాశాన్ని ప్రతి పట్టభద్రుడు వినియోగించుకోవాలని, నిర్లక్ష్యం చేయకుండా ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.



పెంచికలపేట వాసికి డాక్టరేట్

అక్షరశక్తి,హన్మకొండ: ఆత్మకూర్ మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన పసుల జానకీరాములు కాకతీయ విశ్వవిద్యాలయం జంతుశాస్త్ర విభాగంలో డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ ఇస్తారి మామిడాల పర్యవేక్షణలో ఔషధ మొక్కల నుంచి సేకరించిన సమ్మేళనాల క్యాన్సర్ నిరోధక సామర్థ్యంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. జానకీరాములకు పరిశోధనలో ఉత్తమ ప్రచురణకు ఉపకులపతి అవార్డుతో పాటు పేటెంట్ ప్రచురణ కూడా లభించింది. ప్రస్తుతం పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ కేంద్రం, వనపర్తిలో సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన జానకీరాములను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

అక్షరశక్తి, భూపాలపల్లి : ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 15 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను శ్రద్ధగా విన్న ఎస్పీ సంబంధిత సీఐలు, ఎస్ఐలతో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పైరవీలు, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S.
Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.

ఓడినా.. పోరాటం ఆపలేదు!

జనసభలోనే నా రాజకీయ ప్రయాణం

- కేసీఆర్ మాటలే స్ఫూర్తిగా రెండున్నరేళ్లుగా విస్తృత పర్యటనలు
- నిరంతరం జనంతోనే ఉన్నా.. ప్రజా సమస్యలపై పోరాడుతున్నా..
- విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలే ప్రధాన అజెండా
- జీవో 46, జీవో 29, గ్రూప్-1 వివాదాలపై ప్రభుత్వాన్ని నిలదీశాం
- నిరుద్యోగ సమస్యకు నిర్దిష్ట జాబ్ క్యాలెండర్ అవసరం
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం వస్తుందన్న నమ్మకం ఉంది
- నేటి జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్
- బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి
- తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్

ఎన్నికల్లో గెలవడం.. ఓడిపోవడం.. ఇదంతా పొలిటికల్ జర్నీలో సహజంగా జరిగేదే.. కానీ, మనం జనంలో, జనంతో ఉండాలి. పోరాడుతూ ముందుకు వెళ్లాలి.. గో హెడ్ రాకేష్.. అని మా అధినేత కేసీఆర్ చెప్పిన మాటలే నాకు స్ఫూర్తి. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన నేను, చట్టసభలో అడుగుపెట్టకపోవచ్చు. కానీ.. జనసభలో ఉన్నాను. జనంతో ఉన్నాను. గత రెండున్నరేళ్లుగా విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. ఇలా అనేకవర్గాల గొంతుకగా పోరాడుతూనే ఉన్నాను. వారి సమస్యలపై ఉద్యమిస్తూనే ఉన్నా. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలోని 34 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నా. విద్యార్థి నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిరంతరం ఫైట్ చేస్తున్నాను.. అని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన తన రాజకీయ ప్రస్థానంతోపాటు సమకాలీన అంశాలను వివరించారు. శిఖర సమాన నేత కేసీఆర్ అని, జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్ అని అన్నారు. తనపై పార్టీ అధిష్ఠానం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నానని చెప్పారు.

- అక్షరశక్తి, వరంగల్



15 రోజుల ముందే రంగంలోకి..

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కొద్దిరోజులకే పార్టీ అధిష్ఠానం నాపై ఎంతో నమ్మకంతో గత ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. అయితే.. అప్పుడు పెద్దగా సమయం లేదు. కేవలం 15రోజుల ముందే ఎన్నికల బరిలోకి దిగాల్సి వచ్చింది. అయినా.. పార్టీ పెద్దలు, ఉమ్మడి జిల్లాల నేతల సహకారం, సమన్వయంతో ముందుకు వెళ్లిన. విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు.. అన్ని విభాగాల పట్టభద్రులు ఎంతో ఆదరించారు. మద్దతు తెలిపారు. కొద్దిపాటి తేడాతో ఆ ఎన్నికల్లో ఓడిపోయాను. ఓట్ల లెక్కింపులో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడి, గెలిచింది. ఓడిపోయిన నేను ఎక్కడా నిరాశ చెందలేదు. ఒకరోజు కేసీఆర్‌గారు పిలిచి మాట్లాడారు. పోరాడుతూ ముందుకు వెళ్లాలని చెప్పారు. చట్టసభలోకి వెళ్లలేకపోయానని బాధపడలేదు. కానీ.. జనసభలో పనిచేయడానికి అవకాశం వచ్చిందని అనుకున్నా.. అని రాకేష్‌రెడ్డి చెప్పారు. కేసీఆర్ మాటలే స్ఫూర్తిగా ఆనాటి నుంచి తాను ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నానని అన్నారు.

రెండున్నరేళ్లుగా నిరంతర పోరాటం

ఈ రెండురేళ్లుగా నిరంతరం విద్యార్థి నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నానని ఏనుగుల రాకేష్‌రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తున్నానని అన్నారు. జీవో 46, జీవో 29, గ్రూప్-1 నోటిఫికేషన్ వివాదాలపై, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. నిలదీసాం. కాంగ్రెస్‌ప్రభుత్వ మోసపూరిత తనాన్ని బట్టబయలుచేసి, ప్రజలముందు నిలబెట్టాం. ఈ క్రమంలో అనేకమార్లు నిర్బంధాలకు గురయ్యా. అయినా.. వెనకడుగు వేయలేదు. పోరాడినం. అనేక అంశాల్లో గెలిచాం. అంతేగాకుండా, ఉద్యోగులకు సంబంధించిన అత్యంత కీలకమైన సీపీఎస్‌ను రద్దు చేసి, ఓపీఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వంపై పోరాడుతూనే ఉన్నాను. సమస్యలపై గళం విప్పుతూనే ఉన్నా. ఈ క్రమంలో నిరుద్యోగ బాకీ కార్డు ఉద్యమం చేపట్టాం. జలవిహార్‌లో భారీ సభ నిర్వహించాం. యువసంగ్రామం సభ చేపట్టాం. ఇలా.. హైదరాబాద్ కేంద్రంగా ఉద్యమిస్తూనే ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలో కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగిన.

శిఖరసమాన నేత కేసీఆర్

శిఖర సమాన నేత కేసీఆర్. ఆయన విజన్ చాలా గొప్పది. ఏ సమస్యల నుంచి, ఏ బాధల నుంచి తెలంగాణ విముక్తి పొందాలని మనం కోరుకున్నామో, ఏ ఆత్మగౌరవం కోసం మనం కొట్లాడామో.. వాటన్నింటి కోసం స్వరాష్ట్రంలో తీర్చేందుకు ఒక అద్భుతమైన కార్యాచరణతో ముందుకు నడిపించిన మహానేత కేసీఆర్. ఆయనొక మహాముని. ఉద్యమ సమయంలో ఆయన తిరగని ఊరులేదు.. ఆయన పలకరించని పల్లెలేదు.. ఆయన తొక్కని గడపలేదు.. అన్నివర్గాల ప్రజల కష్టాలను అత్యంత దగ్గర నుంచి చూశారు. అందుకే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత అద్భుతమైన పాలన అందించారు. పదేండ్ల పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగుచేయించారు. ప్రాజెక్టులు కట్టారు. సాగునీరు అందించారు. మండుటెండలోనూ చెరువులు నిండుకుండలా కళకళలాడాయి. రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా పెట్టారు. దళితుల కోసం దళితబంధు అమలు చేసిండ్లు. కార్మికుల కోసం అనేక పథకాలు పెట్టారు. అన్నివిభాగాల్లోనూ ఉద్యోగాలు భర్తీ చేశారు. విద్యారంగాన్ని బలోపేతం చేశారు. వృత్తులను ప్రోత్సహించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్.. ఇలా మొత్తంగా తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతికేలా రాష్ట్రాన్ని ముందుకు నడిపించిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ .. అని రాకేష్ కొనియాడారు. కేసీఆర్ ఒక మునిలా తపస్సు చేసి, తెలంగాణను వెంటాడిన అనేక సమస్యలకు ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపారని అన్నారు.

నిరుద్యోగం తీవ్రమైన సామాజిక సమస్య

నిరుద్యోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా నేడున్నది. యూపీఎస్‌సీలాగా నిర్దిష్టమైన జాబ్‌క్యాలెండర్ విడుదల వ్యవస్థ మన రాష్ట్రంలో లేదు. దీనివల్ల నిరుద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. జాబ్ నోటిఫికేషన్లు ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు. దీని కోసం ఏళ్లకొద్దీ పట్టణాల్లో అద్దెరూములో ఉంటూ కోచింగ్‌లు తీసుకుంటూ నిరుద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. మన హన్మకొండలోని సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి చూడండి. అక్కడ అందరూ రూ.5 రూపాయల భోజనం ఆయా ప్రాంతాల్లోని విద్యార్థినిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఎంప్లాయీస్‌ను కలిసిన. దగ్గర నుంచి వారి సమస్యలను చూసిన. ఈ రెండున్నరేళ్లలో ఎంతో అనుభవం, పరిణత సాధించిన.. అని రాకేష్‌రెడ్డి చెప్పారు.

జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్..

జెన్ జీ తరానికి సరైన నాయకుడు కేటీఆర్ అని ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. జెన్ జీ తరం సమస్యలు, వాటి పరిష్కారం కోసం ఎంతో ముందు చూపుతో కేటీఆర్ పనిచేశారని అన్నారు. టీ హబ్, టీఎస్ఐపాస్, ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ హబ్‌లు ఏర్పాటు చేయడం.. ఇలా ఒక పదేండ్ల క్రితమే జెన్ జీ తరం కోసం ఆలోచించి, పనిచేశారని అన్నారు. ఐ నిజానికి కేటీఆర్ ఒక విలక్షణమైన నాయకుడు. ఇప్పటి జనరేషన్‌కు సరైన నాయకుడు. రాజకీయాలను ఒక కొత్తకోణంలో చూడాలని, నేటి తరానికి చేరువ చేయాలని, ప్రజల్లోకి వెళ్లాలని నిరంతరం ఆలోచించే నాయకుడు ఐ అని రాకేష్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నేటి తరాన్ని ఎంతో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జెన్ జీ తరానికి ఉపయోగపడే కార్యాచరణతో కేటీఆర్ ముందుకు వెళ్లారని పేర్కొన్నారు. ఎన్నో అంతర్జాతీయ ప్రాజెక్టులను తీసుకొచ్చి, హైదరాబాద్‌ను ఐటీ హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు.



నిరుద్యోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్య

నిరుద్యోగం ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా నేడున్నది. యూపీఎస్‌సీలాగా నిర్దిష్టమైన జాబ్‌క్యాలెండర్ విడుదల వ్యవస్థ మన రాష్ట్రంలో లేదు. దీనివల్ల నిరుద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. జాబ్ నోటిఫికేషన్లు ఎప్పుడు వస్తాయో ఎవరికీ తెలియదు. దీని కోసం ఏళ్లకొద్దీ పట్టణాల్లో అద్దెరూములో ఉంటూ కోచింగ్‌లు తీసుకుంటూ నిరుద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. మన హన్మకొండలోని సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి చూడండి. అక్కడ అందరూ రూ.5 రూపాయల భోజనం తింటున్నారు. జాబ్‌క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఉండవు. ఏండ్లకొద్దీ ఎదురుచూసి.. ఎదురుచూసి.. మెజార్టీ నిరుద్యోగులు తమ వయస్సును కోల్పోతున్నారు. ఉద్యోగం రాదు. చేతిలో పని ఉండదు. ఊరికెళ్దామంటే సెంట్‌భూమి ఉండదు. కళ్లముందు తల్లిదండ్రుల కష్టాలు.. ఏం చేస్తున్నావంటూ బంధువుల ప్రశ్నలు.. ఏం చేయాలో.. దిక్కుతెలియని, దారితోచని స్థితిలోకి వెళ్లిపోతున్నారు. పెళ్లీలు కూడా కావడం లేదు. ఈ క్రమంలో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై.. అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలా ఖమ్మం జిల్లాలో ముదిగొండ ప్రాంతానికి చెందిన వేణు ఆత్మహత్య నన్ను తీవ్రంగా కలచివేసింది. ఆయన రాసిన సూసైడ్ లెటర్ చదివితే.. గుండెతరుక్కుపోతుంది. దీనికంతటికీ కారణం.. నిర్దిష్టంగా జాబ్ క్యాలెండర్ లేకపోవడం, నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం. ఈ దారుణమైన స్థితిని మనం మార్చాలి.. అని రాకేష్‌రెడ్డి తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ కార్పొరేషన్

ఇక్కడ మనం మరో దారుణమైన స్థితిని ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను చర్చించాలి. మన రాష్ట్రంలో సుమారు 8లక్షల మంది ఉద్యోగులు ఉంటే.. అందుకే సుమారు 5లక్షల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే ఉన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై విస్తృతంగా అధ్యయనం చేసిన. వారి కష్టాలను దగ్గరి నుంచి చూసిన. వీళ్లకు పర్మినెంట్ ఉద్యోగులతో సమానమైన వేతనాలు ఇవ్వరు. వీళ్లకు ఇచ్చేదే కొద్దిపాటి జీతం. అదికూడా నెలనెలా జీతాలు రావు. రెండు నెలలు, మూడు నెలలు.. ఒక్కోసారి ఐదారు నెలలకు ఒకసారి జీతాలు వస్తాయి. ఇది ఎంత దారుణమైన విషయం. వాళ్ల కుటుంబాలు ఎలా బతకాలి. పిల్లలను ఎలా చదివించాలి. సమాజంలో గౌరవంగా ఎలా జీవించాలి.. ఇవన్నీ కూడా మన గుండెల్ని పిండేసే అంశాలు. ఒకటో తారిఖునే జీతాలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. జాలి చూపెడుతోంది. కానీ.. ఒకటో తేదీన జీతాలు పొందడం అనేక వాళ్ల హక్కు. జీవించే హక్కును కాపాడాలి. అందుకే.. వీళ్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలి. ఒక హక్కుగా వాళ్లకు నెలనెలా జీతాలు ఇవ్వాలి.. అని రాకేష్ అన్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం పని చేస్తానని చెప్పారు.

ఉద్యోగాలన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినవే..

ఏ ఆకాంక్షలతోనైతే మనం కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామో.. వాటిని నెరవేర్చడానికి స్వరాష్ట్రంలో వాటిని నిజం చేసి, చూపింది పదేండ్ల బీఆర్ఎస్ పాలన. ప్రధానంగా అన్ని విభాగాల్లోనూ ఉద్యోగాలు భర్తీ చేసింది. పోలీస్ ఉద్యోగాలు, ఉపాధ్యాయ ఉద్యోగాలు, ఇలా ఇతర విభాగాల ఉద్యోగాలు భర్తీ చేసి, నిరుద్యోగుల కలల్నినిజం చేసింది. సింగరేణిలో కారుణ్యాలు చేపట్టి, అనేక ఏండ్ల సమస్యను తీర్చింది. అయితే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదల అయిన అనేక ఉద్యోగ నోటిఫికేషన్లు ఎన్నికల కోడ్ లాంటి కారణాలతో ఆగిపోయాయి. వాటిని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేస్తూ, తామే ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతోంది. కానీ.. ఈ మూడేండ్ల కాలంలో కాంగ్రెస్‌ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన ఉద్యోగాలు ఏమీ లేవు. మేం పోరాడితే.. ఇటీవల కొన్ని పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసింది. అదికూడా అతి తక్కువ సంఖ్యలో ఇస్తోంది. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం.. నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తోంది. అబద్ధాల మీద ప్రభుత్వం నడుపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి.. అని రాకేష్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.

రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వానికి వారధిగా ఉంటా..

గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయినా.. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి, విద్యార్థి నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతున్నానని రాకేష్‌రెడ్డి అన్నాను. రామకోటి రాసినదాని కన్నా ఎక్కువగా ఈ రెండురేళ్లలో విద్యార్థి నిరుద్యోగ, ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావించానని చెప్పారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా అధిష్ఠానం తనకు మరోసారి అవకాశం ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. అన్నివర్గాల ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ విషయం తేలిపోతుందని, రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వానికి వారధిగా నిలుస్తానని అన్నారు.

బిట్స్‌పిలానిలో డ్యుయెల్‌డిగ్రీ..

మాది గ్రేటర్ వరంగల్ పరిధి హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామం. వ్యవసాయ కుటుంబమే. అమ్మానాన్న ఏనుగుల కోమల- గోపాల్‌రెడ్డి. 10వ తరగతి వరకు వరంగల్ పబ్లిక్ స్కూల్‌లో, ఇంటర్ గుంటూరులోని విజ్ఞాన్ కాలేజీ చదివిన. అప్పుడు ఇంటర్‌లో స్టేట్ 9వ ర్యాంకు సాధించా. దీంతో నాకు బిట్స్ పిలానిలో అడ్మిషన్ వచ్చింది. ఇక్కడ ఐదేళ్ల డ్యుయెల్‌డిగ్రీ పూర్తి చేసిన. బిట్స్ పిలానిలో స్టూడెంట్ లీడర్‌గా పనిచేసిన. ఏడేండ్ల పాటు బెంగళూరు, యూఎస్‌లో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేసిన. విద్యార్థి దశ నుంచే జాతీయ భావాలతో ఉన్న నేను 2013లో బీజేపీలో చేరిన. ఆ తర్వాత పదేండ్లపాటు వరంగల్లో బీజేపీ బలోపేతంలో కీలకంగా పనిచేసిన. ప్రధానంగా ఇక్కడ ఉన్న మురికివాడల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కష్టపడిన. ప్రధానంగా వరదల సమయంలో ఇంటింటికీ వెళ్లి నావంతు సాయం అందించాను.. అని ఏనుగుల రాకేష్‌రెడ్డి వివరించారు. అయితే.. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కొన్ని అనివార్యకారణాల వల్ల తాను బీఆర్ఎస్‌లో చేరానని ఆయన చెప్పారు.

ఆర్థిక అంశాలపై ప్రత్యేక దృష్టి

నా సబ్జెక్ట్ ఎకానమీ కాబట్టి ఆర్థిక పరమైన అంశాలు, సామాజిక అంశాలపై నాకు ఎప్పటి నుంచో ప్రత్యేకమైన ఆసక్తి ఉంది. తెలంగాణ సమాజం, ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి వంటి అంశాలపై లోతైన అధ్యయనం చేస్తూ, ప్రముఖ దినపత్రిక ఈనాడులో సెంటర్ పేజీ వ్యాసాలు రాశాను. ఆ వ్యాసాలన్నింటినీ సమగ్రంగా సంకలనం చేసి "ప్రగతి రథ చక్రాలు" అనే పుస్తకాన్ని రచించాను. దానికి స్వయంగా ఈనాడు సంస్థల అధిపతి రామోజీ రావు ముందుమాట రాయడం మర్చిపోలేనిది. విదేశాల నుండి వచ్చిత తర్వాత ప్రతిష్టాత్మకమైన RC Reddy IAS Study Circle వంటి IAS కోచింగ్ సంస్థల ఆహ్వానం మేరకు గెస్ట్ లెక్చరర్‌గా పాల్గొని, విద్యార్థులతో ఆర్థిక, సామాజిక, సమకాలీన అంశాలపై స్పెషల్ క్లాసులు తీసుకున్నాను. అదే సమయంలో ప్రత్యేక తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఎకనామీ పై సరైన పుస్తకం లేదని వారు అడిగితే తెలంగాణలో పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే లక్షలాది మంది విద్యార్థులకు ఉపయోగపడాలన్న సంకల్పంతో ఇంగ్లీషులో, తెలుగులో నాడు మొట్టమొదటి " Telangana Economy" పుస్తకాన్ని రచించాను. అలాగే, "నవశకానికి నాంది" వంటి పుస్తకాలు రచించాను.. అని రాకేష్‌రెడ్డి వివరించారు.

